**Special Stories**

## సర్వజిత్ సిలికానాంధ్ర..!





సిలికానాంధ్ర సంస్థ తమ సాహితీ సాంస్కృతిక సాంప్రదాయ స్ఫూర్తిని సర్వజిత్ ఉగాది సంరంభంతో మరోసారి ఎలుగెత్తి చాటింది. సిలికాన్ వేలీలోని శివ విష్ణు దేవాలయం (లివర్మోరు), సిలికానాంధ్ర సంయుక్తంగా మార్చి 24వ తారీకున నిర్వహించిన 'శ్రీ సర్వజిత్ నామ ఉగాది ఉత్సవం - గజల్ గాంధర్వం' దిగ్విజయమయింది. ప్రవేశ ద్వారం వద్దనే ఉగాది పచ్చడిని ఆత్మీయంగా అందుకుని ప్రాంగణంలోకి అడుగిడిన తెలుగువారికి రసమయ లోకాలు ఆవిష్కరించబడ్డాయి.

మొదట ఉదయం 11 నుండి 3 గంటల వరకు పిల్లలకు వయసుననుసరించి చిట్టి పొట్టి పాటల్లోను, మాస, ఋతు, రాశులలోను, సంవత్సరాల పేర్లతోను పోటీలు నిర్వహించారు. శ్రీమతి వసంత మంగళంపల్లి, శ్రీ రాజశేఖర్ మంగళంపల్లి దంపతుల సారధ్యంలో కార్యకర్తలు గత నెల రోజులుగా ప్రణాళికాబద్ధంగా ఈ బృహత్ కార్యక్రమాన్ని ఏమాత్రం తొట్రుపాటు లేక నడిపించి అందరిచే మన్నలందుకున్నారు. 170 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొని విశేష ప్రతిభ కనపరచారు. వారికి కేటాయించిన అంశాలకన్నా రెండాకులు ఎక్కువే చదివి ఉత్సాహంగా పాల్గొనడంతో న్యాయ నిర్ణేతల పని కత్తి మీద సాము అయ్యింది.

Pages: -1- 2 -3- -4- -5-